రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

ఫిబ్రవరి 24, 2014

# ఎన్.డి.ఎ. కి చివరి మెట్టు

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

లోక్ సభ ఎన్నికలు దగ్గరవుతున్నకొద్దీ, రాజకీయ ఊహాగానాలు ముమ్మరం అవుతున్నాయి. ఢిల్లీలోని 'మాకు అన్నీ తెలుసు' అనుకొనే పెద్దలు నిజంగా ప్రజల్లో ఉన్న భావనలను బట్టి కాకుండా వారివారి అంచనాల ప్రకారం, లేక ఎన్నికల అంచనాల సంస్థలు ఇచ్చే సమాచారం ప్రకారం వారి భావాలను ఏర్పాటు చేసుకొంటున్నారు. సెప్టెంబరు 13, 2013 నాడు బీజేపి నరేంద్ర మోడీని తమ ప్రధాన మంత్రిత్వ అభ్యర్థిగా ప్రకటించిన నాటివరకు "ఈ పార్టీకి దాని అభ్యర్థిని చాటే సత్తా ఉన్నదా?" అనే ఊహాగానాలు ఉండేవి. దానికి తోడు, సుపరిపాలన, ప్రభుత్వ పాలక పార్టీపై సహజంగా ఉండే వ్యతిరేకత అనే అంశాలు తెరమరుగై ఎన్నికల సమయానికి ఓటర్లు రెండుగా చీలిపోతారని వాదించారు. మోడీగారి మహా సభలకు విచ్చేసే జనసందోహం నేను గత 25 ఏండ్లుగా చూసిన వాటితో పోలిస్తే చాలాఎక్కువ. 1989 తరువాత పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఇంత ఉత్సాహం ఎప్పుడూ కనిపించలేదు; భారత రాజకీయ వ్యవహారాల్లో 1998, 1999 ఎన్నికల్లో మాత్రమే శ్రీ అటల్ గారిని ప్రధాన మంత్రిత్వ అభ్యర్థిగా ఆమోదించడం జరిగింది. ఆ తరువాత చర్చ ద్వితీయ ప్రశ్నకు చేరింది – బీజేపికి మరెవరు మద్దతునిస్తారు? బీజేపికి ఏ పార్టీ అయినా మిత్రపక్షంగా చేరుతుందా? మా అంతరంగిక అంచనా ప్రకారం చూస్తే – పార్టీ బలంగా ఉంటే ఎన్నికల ముందుగానీ లేక ఎన్నికల తరువాత గానీ బీజేపీతో చేతులు కలిపేందుకు చాలామంది ముందుకొస్తారు.

సరిక్రొత్తగా విడుదలైన ఎన్నికల అంచనాను ప్రముఖ అంచనాల సంస్థ ఎ.సి. నీల్సన్, ఎ.బి.పి. న్యూస్ అనే ప్రసార సంస్థకోసం చేసినది. నేనెప్పుడూ ఈ అంచనాల స్పష్టతను ధ్రువీకరించలేను. అంచనాల సంస్థ పేరొందినదయితే దాని అంచనాలు 'సూచనప్రాయంగా' ఉన్నాయని భావిస్తాను.

ఈ అంచనాలు ఎమని చెబుతున్నాయి? వచ్చే ఎన్నికల్లో ఒక పార్టీ మాత్రమే మూడంకెల సీట్లను గెలువ గలుగుతుంది అని ఆ అంచనాలు తెలుపుతున్నాయి. ఆ పార్టీ మాత్రమే 200 స్థానాలకుపైగా సీట్లను గెలవ గలుగుతుంది. బీజేపికి దేశ ఈశాన్య రాష్ట్రాల్లోనూ, కేంద్ర, పశ్చిమ భాగాలలోనూ ఎక్కువ స్థానాలు లభిస్తాయి. తూర్పులో బీహారు లోను, దక్షిణాన కర్నాటకలోని మరలా బలం పుంజుకొంటుంది. కొన్ని ఇతర రాష్ట్రాల్లో అది సమతూల్యం సాధిస్తుంది. బీజేపి పాలిత రాష్ట్రాలు కాని వాటిలో మోడీ-బీజేపిల ప్రభంజనం మిత్రపక్షాలకు లబ్ధి కలిగిస్తుంది; మిత్రపక్షం లేకపోయినా బీజేపి కొన్ని స్థానాలను గెలవగలుగుతుంది.

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి చాలామంది ముందుకొస్తారు. కానీ వాటిలో బీజేపి ముందంజలో ఉంటుందని తెలుస్తున్నది. కాంగ్రెస్ గనుక రెండంకెలకు పరిమితం అయితే అది పూర్తిగా ఓడిపోయినట్టే. అది ఎటువంటి కూటమికీ కేంద్ర బిందువుగా వ్యవహరించ జాలదు. మూడవ కూటమి, సంయుక్త కూటముల పెత్తందారులు చాలామందే ఉన్నారు. ఒక రాష్ట్రం కంటే ఎక్కువ ప్రభావం గల పెద్దపార్టీ ఒక్కటికూడా లేదు. కానీ ముందడుగులో ఉన్న పార్టీ మైలురాయిని దాటడం అవసరం. ఇప్పుడు ముందుకొస్తున్న ప్రశ్న ఏమిటంటే – బీజేపి ఈ చివరి మెట్టును ఎలా ఎక్కుతుంది?

ఇప్పుడు లెక్కల ఊహాగానాలు అవసరం. రాజకీయ విశ్లేషకులు వాటిపై ఆదారపడతారు. ఉపరితల సత్యాలను గ్రహించినవారికి మోడీ మహా సభలకు విచ్చేసే జనంను చూసినప్పుడు ఆ విషయం స్పష్టమవుతుంది - ముందంజలో ఉన్న పార్టీయెక్క ఫలితాలు చివరుకి అంచలాను మించుతాయి. చాలా

రాష్ట్రాల్లోవున్న చిన్న రాజకీయ పార్టీలు తాము ఎటువైపు మొగ్గాలో నిర్ణయించుకోవాలి. అటువంటి కూటములు బీజేపి, దాని మిత్ర పక్షాల బలాన్ని పెంచుతాయి. కొన్ని రాష్ట్రాల్లో సాంప్రదాయకముగా కాంగ్రెస్ వ్యతిరేక పెద్ద కూటములుకూడా చాలారాష్ట్రాల్లో ఉన్నాయి. కాంగ్రెస్ మద్దతుతోగానీ, దాని మద్దతు తీసుకోనిగానీ మనగలిగే చిరకాల అవకాశం వారికి లేదు. ఈ కూటములు ఖచ్చితంగా ఒక అంశాన్ని ఎంపిక చేసుకోవాలి. వారు ఢిల్లీలో ఎన్.డి.ఎ. తో కలవడంగానీ, లేక కాంగ్రెస్ బాట పట్టడం గానీ తేల్చుకోవాలి. ఇటువంటి కూటములకు అవాకాశాల్లో పరిమితులున్నాయి. మోడీగారి స్థాయి 50% ఉంటే దాని వలన ప్రతి రాష్ట్రమూ క్రోధ్దోగొప్పో ప్రభావితం అవుతుంది. ఆ చివరి మెట్టును ఎక్కడం దానంతటదే జరిగిపోతే దానిలో ఆశ్చర్య పోవలసినది ఏమీలేదు.

✲ ✲ ✲ ✲ ✲